సంపూర్ణ ప్రాజెక్టుకు ఎస్సీ గురుకుల పాఠశాల ఎంపిక

శాయంపేట, జనవరి 6 : శాయంపేట సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల వరంగల్ రీజినల్ లెవెల్‌లో సంపూర్ణ ప్రాజెక్టుకు ఎంపికైంది. ప్రాజెక్టుకు సంబంధించిన హైదరాబాద్ సభ్యులు డకోటా, లీన్ పీటర్సన్, ట్రైనీ మనిచందన శనివారం గురుకులాన్ని సందర్శించారు. పాఠశాల సమగ్ర అభివృద్ధి గురించి విద్యార్థులతో సంభాషించారు. హెచ్ఎం సుభాషిణీదేవి, ఉపాధ్యాయులను అభినందించారు.

9న నిరుద్యోగులకు జాబ్ మేళా

పోచమ్మమైదాన్, జనవరి 6: వరంగల్ జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు కల్పించేందుకు ఈ నెల 9న ములుగురోడ్డు ప్రభుత్వ ఐటీఐ క్యాంపస్‌లోని జిల్లా ఉపాధి కార్యాలయంలో జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఎంప్లాయ్‌మెంట్ అధికారి ఎన్.మాధవి తెలిపారు. జేఎస్ఆర్ గ్రూపు సన్‌సిటీ రియాల్టీ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో మార్కెటింగ్ మేనేజర్లుగా పనిచేసేందుకు 200 మందికి అవకాశం ఉందని పేర్కొన్నారు. ఎస్ఎస్సీ, ఇంటర్మీడియట్, ఐటీఐ, డిప్లొమా చదివి, 18 నుంచి 40 ఏళ్లలోపు వయస్సు కలిగి ఉండాలని, ఎంపికైన వారికి వేతనం, ఇన్సెంటివ్స్‌తో కలిపి రూ. 50,000 వరకు వేతనం చెల్లిస్తారని తెలిపారు. మంగళవారం ఉదయం 11 గంటల్లోగా సర్టిఫికెట్లతో హాజరు కావాలని, వివరాలకు 9959905034, 3348147645 సెల్ నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

జాతీయస్థాయి క్రికెట్ పోటీలకు 'రామప్ప' విద్యార్థిని

విద్యార్థిని అభినందిస్తున్న డైరెక్టర్ కర్ణాకర్‌గౌడ్

హనుమకొండ చౌరస్తా, జనవరి 6 : గుజరాత్‌లో ఈ నెల 10న జరిగే జాతీయ స్థాయి అండర్-19 పోటీలకు రామప్ప జూనియర్ కాలేజీకి చెందిన నవ్య ఎంపికైనట్లు కాలేజీ డైరెక్టర్ ఐలి కర్ణాకర్‌గౌడ్ తెలిపారు. విద్యార్థినులు కేవలం విద్యలోనే కాకుండా క్రీడా రంగాల్లో రాణించాలన్నారు. కాలేజీ తరపున ప్రోత్సాహం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా నవ్య, కోచ్ అజ్జల్, కమల్‌ను అభినందించారు. కాగా, నవ్యకు డీవైఎస్‌వో గుగులోత్ అశోక్‌కుమార్, అధ్యాపకులు శుభాకాంక్షలు తెలిపారు.

రేపటి నుంచి 'లా' కాలేజీలో స్పాట్ అడ్మిషన్లు

శాయంపేట, జనవరి 6 : కాజీపేటలోని మహాత్మా జ్యోతిబా పూలే బీసీ సంక్షేమ రెసిడెన్షియల్ మహిళా 'లా' కళాశాలలో ఐదేండ్ల ఇంటిగ్రేటెడ్ 'లా' కోర్సులో స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు ఆర్సీవో మనోహర్‌రెడ్డి తెలిపారు. 2023 లాసెట్‌లో ఉత్తీర్ణులైన ఇంటర్ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు ప్రవేశం కలదని చెప్పారు. బీసీ,ఎస్సీ, ఎస్టీ, మహిళా అభ్యర్థులు అడ్మిషన్ పొందొచ్చన్నారు. కుటుంబ ఆదాయం రూ.1.50 లక్షల్లోపు ఉండాలన్నారు. ధ్రువీకరణ పత్రాలతో కాలేజీలో ఈ నెల 8 నుంచి 10 తేదీ వరకు సంప్రదించి సీటు పొందవచ్చని తెలిపారు. ఎస్సీ, ఎస్టీలకు రూ.500, ఇతరులు రూ.800 ప్రాసెసింగ్ ఫీజు చెల్లించాలన్నారు. వివరాలకు 99088 48929, 9396 60060, 98495 85458 నంబర్లను సంప్రదించాలని కోరారు.

మంత్రిని కలిసిన టెక్స్‌టైల్ అసోసియేషన్ సభ్యులు

మంత్రికి వినతిపత్రం ఇస్తున్న సభ్యులు

మడికొండ, జనవరి 6: మడికొండ టెక్స్‌టైల్ మ్యానుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు శనివారం రాష్ట్ర టెక్స్‌టైల్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావును హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మడికొండ టెక్స్‌టైల్ పార్కు పునరుద్ధరణ కోసం ఆర్థిక సాయం మంజూరు చేయాలని కోరారు. కాపిటల్ సబ్సిడీ, ప్రతి ఫ్యాక్టరీకి 1000 యూనిట్ల ఉచిత కరెంటు, సీజీటీఎంఎస్‌ఈ చార్జీల రీయింబర్స్‌మెంట్, పావలా వడ్డీ సబ్సిడీ, వర్కింగ్ క్యాపిటల్‌ను రూ. 20 లక్షలకు పెంచాలని విన్నవించారు. మంత్రిని కలిసిన వారిలో కూరపాటి విజయ్‌కుమార్, దగ్గు రవీందర్‌రావు, మామిడి రాజు, మచ్చ వీరన్న, డాక్టర్ వెంకట్రాములు, రంగస్వామి, తిరుపతి, ఆంజనేయులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

అంజనా హోమియో క్లినిక్
★అంజనా హోమియో క్లినిక్ డా॥.పావుశెట్టి శ్రీధర్, హోమియో ఫిజీషియన్, న్యూ బస్టాండ్, బాలసముద్రం రోడ్, ఫైర్‌స్టేషన్ ఎదురుగా, హన్మకొండ. సంప్ర. సెల్: 9959638214.
NTW-323110

LEASE/ RENT
★SVSL ARCADE for Corporate IT-Banks, Retail, Co-Working, Super Markets, Show Rooms etc., 10725 Sq.Fts built-up Buildings, Near: EPF Office, New Darga, NIT Road, Wgl. Cell: 8463900555, 9849197838.
NTW-323112

HOUSE FOR SALE
★Hunter Road 600 Sq.yds., E/F Property with (G+1) Independent House Built in 200 yds. for Sale @ Subedari Road, Hanumakonda. Genuine Buyers only Contact @ 9052224110.
NT-319210

OWN BUSINESS OFFER
★ 18-28 సం॥ల యువతీ యువకులకు Rs. 49,000/- ల స్వల్ప పెట్టుబడిలోనే లోకల్ ఫ్రాంచైజీతో పర్మినెంట్ బిజినెస్ ఆదాయం. మల్టీసర్వీసెస్+ట్రైనింగ్+డైలీ సపోర్ట్ @ 15 సం॥ల నమ్మకమైన సర్టిఫైడ్ సంస్థ W.W.I-Hyd. Ph: 9908743603.
NT-2580

సెప్టిక్ ట్యాంక్ క్లినర్
★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-323107

WANTED
★ICICI, HDFC, Axis, Indusland Banks Personal Loans & Credit Cards for Sales. Exp. & Freshers, Female Tele Callers కావలెను. Salary+Inc., Job Location: HNK. Cont: 8886188690, 9393113929.
NTW-5683

★మీ ఇంట్లో ఉంటూనే సోషల్ మీడియాలో మా కంపెని బిజినెస్ ప్రమోషన్ చేయటం ద్వారా డబ్బులు సంపాదించే అవకాశం. సెల్: 7670936559
NTK-317355

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9640400073/9160900024.
NT-319407

WANTED HOSPITAL STAFF
★GNM Nurses, Duty Doctors & OT Assts. Cont: GUARDIAN HOSPITAL, Mulugu 'X' Road, Warangal. Time: 12pm to 2pm.
NTW-0334

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA: 9182777563, 9182777618, 9182777213
WARANAGAL: 9182777556, 9182777557, 9182777558
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

న్యూశాయంపేట : సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

ఐనవోలు : పెరుమాండ్లగూడెంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాగరాజు

ఆత్మకూరు : కామారంలో దరఖాస్తును తీసుకుంటున్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

న్యూశాయంపేట, జనవరి 6 : అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. శనివారం గ్రేటర్ 62, 63 డివిజన్లలో ప్రజాపాలన కార్యక్రమాన్ని కలెక్టర్ సిక్తా పట్నాయక్‌తో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాపాలన కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన వస్తున్నదని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్, సయ్యద్ విజయశ్రీ రజాలి, తహసీల్దార్ భావ్‌సింగ్ పాల్గొన్నారు.

అందరికీ సంక్షేమ ఫలాలు

ఐనవోలు : అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందిస్తామని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా వనమాలకనపర్తి, పెరుమాండ్లగూడెం గ్రామాల్లో శనివారం ఏర్పాటు చేసిన గ్రామసభలకు ఆయన హాజరై దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ విక్రమ్‌కుమార్, ఎంపీడీవో వెంకటరమణ, సర్పంచ్‌లు రజిత, స్వర్ణ, ఎంపీటీటీ రాజేందర్, ఎంపీవో రఘుపతి రెడ్డి, ఏపీవో రాజ్‌కుమార్, సొసైటీ వైస్ చైర్మన్ చందర్ రావు తదితరులు పాల్గొన్నారు. ముందుగా ఆయన కక్కిరాలపల్లి లక్ష్మీనృసింహస్వామిని దర్శించుకున్నారు. ఆలయ చైర్మన్ పబ్బతి సత్యనారాయణ ఎమ్మెల్యేకు స్వామివారి శేషవస్త్రాలు అందించారు.

ప్రజాపాలన సభలో పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

భూ కబ్జాలు చేస్తే సహించం

ఆత్మకూరు : ప్రభుత్వ భూములు కబ్జా చేస్తే సహించేది లేదని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి హెచ్చరించారు. హౌసుబుజుర్గు, కామారం గ్రామాల్లో ప్రజాపాలన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ మార్క సుమలత కటాక్షపురం పెద్ద చెరువును కొంతమంది రిటైర్డ్ ఉద్యోగులు కబ్జా చేశారని ఎమ్మెల్యేకు చెప్పారు. స్పందించిన ఆయన రెవెన్యూ అధికారులతో సర్వే చేయిస్తామన్నారు. అలాగే, హౌసుబుజుర్గులో నాగరాజు గౌడ్ స్మారక జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు.

12లోగా కంప్యూటరైజ్ చేయాలి

శాయంపేట : ప్రజాపాలన దరఖాస్తులను 12లోగా కంప్యూటరీకరించాలని ట్రైనీ కలెక్టర్ శ్రద్ధాశుక్లా అధికారులను ఆదేశించారు. మైలారంలో ప్రజాపాలన గ్రామసభకు హాజరై దరఖాస్తులను పరిశీలించారు.అనంతరం ఎంపీడీవో, తహసీల్‌లో దరఖాస్తుల కంప్యూటరీకరణను తనిఖీ చేశారు. ఇప్పటివరకు 150 దరఖాస్తులు అప్‌లోడ్ చేసినట్లు సిబ్బంది తెలిపారు. ప్రత్యేకాధికారి హరిప్రసాద్, తహసీల్దార్ సుభాషిణి పాల్గొన్నారు.

దరఖాస్తులను ఆన్‌లైన్ చేయాలి

వరంగల్ : ప్రజాపాలన దరఖాస్తులను ఈ నెల 12లోగా ఆన్‌లైన్ చేయాలని గ్రేటర్ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా అధికారులను ఆదేశించారు. కార్పొరేషన్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. వివరాల నమోదుకు తక్కువ సమయం ఉన్నందున కార్యక్రమాన్ని ప్రణాళికాబద్ధంగా చేపట్టాలన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదనపు కమిషనర్ అనీసుర్ రషీద్, రవీందర్ యాదవ్, కృష్ణారావు, ప్రవీణ్ చంద్ర పాల్గొన్నారు.

గుప్త నిధుల కోసం తవ్వకాలు

ఏడుగురు నిందితుల బైండోవర్

ఆత్మకూరు, జనవరి 6 : కామారం గ్రామ శివారులో గుప్త నిధుల కోసం తవ్వకాలు చేపట్టిన ఏడుగురిని శనివారం తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు సీఐ రవిరాజు తెలిపారు. అక్కంపేట గ్రామానికి చెందిన రేగుల దశరథం, కామారం గ్రామానికి చెందిన మోరె నాగరాజు, హనుమకొండ జిల్లాకు చెందిన బానోత్ గణేశ్, చీకటి సూర్యనారాయణ, భోగి వేణు, దండబోయిన సాయితేజ, చెన్నారావుపేట మండలానికి చెందిన రాజులపాటి అంజమ్ గుప్తనిధుల కోసం తవ్వకాలు చేసినట్లు తెలిపారు. నిందితులను రూ.లక్ష పూచీకత్తుపై తహసీల్దార్ జగన్‌మోహన్‌రెడ్డి ఎదుట బైండోవర్ చేసినట్లు చెప్పారు. ఘటనా స్థలంలో ఉన్న కారును సీజ్ చేశామన్నారు. ఎస్సై ప్రసాద్, కానిస్టేబుల్ రమేశ్, ఖలీల్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో టీచర్ మృతి

సునౌన(ఫైల్)

హసన్‌పర్తి, జనవరి 6: లారీ ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో ప్రైవేట్ టీచర్ మృతి చెందిన ఘటన భీమారంలో శనివారం జరిగింది. కేయూ ఎస్సై సురేశ్ కథనం ప్రకారం.. ముంబైకి చెందిన సునౌన(28) హనుమకొండ జిల్లా భీమారంలో అద్దె ఇంట్లో ఉంటూ ఓ ప్రైవేట్ స్కూల్‌లో టీచర్‌గా పని చేస్తున్నది. శనివారం ఉదయం న బైక్‌పై స్కూల్‌కు వెళ్తున్న ఆమెను వెనక నుంచి కరీంనగర్ వైపు వెళ్తున్న లారీ అతివేగంగా వచ్చి ఢీకొట్టింది. దీంతో ఆమె లారీ కింద పడిపోవడంతో తీవ్రంగా గాయపడింది. వెంటనే ఎంజీఎం దవాఖానకు తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు దవాఖానకు తరలించి చికిత్స అందిస్తుండగా మృతి చెందినట్లు ఎస్సై వెల్లడించారు. కాగా, సునౌన మృతికి ఎస్వీఎస్ కళాశాల చైర్మన్ తిరుమల్‌రావు, సెక్రటరీ ఎర్రబెల్లి అనూప్, ప్రిన్సిపాల్ సంతాపం ప్రకటించారు.

గీత కార్మికుడికి తీవ్ర గాయాలు

పర్వతగిరి, జనవరి 6: నారాయణపురం గ్రామానికి చెందిన గీత కార్మికుడు బాల్లె భాస్కర్ ప్రమాదవశాత్తు శనివారం తాటిచెట్టు పైనుంచి పడి తీవ్రంగా గాయపడ్డాడు. గమనించిన స్థానికులు వెంటనే అతడిని ఎంజీఎంకు తరలించారు.

మద్యం మత్తులో వ్యక్తి హల్‌చల్

హనుమకొండ చౌరస్తా, జనవరి 6 : హనుమకొండ బస్‌స్టేషన్ రోడ్డులో ఓ వ్యక్తి మద్యం మత్తులో హల్‌చల్ చేశాడు. రోడ్డుపై పడుకోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సాయంత్రం 4 గంటలకు బస్‌స్టేషన్‌లోకి బస్సులు వెళ్లే రోడ్డుపై మద్యం తాగి పడుకోవడంతో స్థానికులు పోలీసులు సమాచారం అందించారు. వెంటనే అక్కడికి చేరుకుని అతడిని తరలించారు.

బొల్లికుంటలో చోరీ

కరీమాబాద్, జనవరి 6: బొల్లికుంటలో చోరీ జరిగింది. బాధితుడి కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన సోల్తి అశోక్ పని నిమిత్తం బయటకు వెళ్లి శనివారం వచ్చి చూడగా ఇంటి తాళం తీసి ఉంది. ఇంట్లోకి వెళ్లి చూడగా 10 తులాల బంగారంతో పాటు రూ. 2 లక్షల నగదు చోరీకి గురైనట్లు సమాచారం. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

'సమ్మె కాలపు వేతనాలు ఇవ్వాలి'

హనుమకొండ చౌరస్తా, జనవరి 6 : గ్రామ పంచాయతీ కారోబార్ అండ్ బిల్ కలెక్టర్ల ఉద్యోగుల సంఘం, జేఏసీ ఆధ్వర్యంలో 35 రోజుల పాటు చేసిన సమ్మె కాలం వేతనాలు ఇప్పించాలని ఆ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు తగరం శివ, కుమ్మరి నగేశ్ కోరారు. ఈ మేరకు శనివారం జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్‌కు వినతిపత్రం సమర్పించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి చాతల్ల సదానందం, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వంగా రవీందర్, రాష్ట్ర కార్యదర్శి దేవుళపల్లి కోటేశ్వర్ పాల్గొన్నారు.

కంది సాగుపై దృష్టి పెట్టాలి

గీసుగొండ, జనవరి 6 : రైతులు కంది పంట సాగుపై దృష్టి పెట్టాలని వరంగల్ ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ దిలీప్‌కుమార్ అన్నారు. అనంతారం, ధర్మారం గ్రామాల్లో కంది పంటను పరిశీలించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు సంధ్యాకిశోర్, మధు, వీరన్న, ఏవో హరిప్రసాద్‌బాబు పాల్గొన్నారు.

హనుమకొండ జిల్లా ఓటరు ముసాయిదా విడుదల

హనుమకొండచౌరస్తా, జనవరి 6 : హనుమకొండ జిల్లాలో ఓటరు ముసాయిదాను కలెక్టర్ సిక్తాపట్నాయక్ ఆదేశాల మేరకు అధికారులు విడుదల చేశారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్‌లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జాబితాను డీఆర్వో(రెవెన్యూ) వైవీ గణేశ్, పరకాల ఆర్డీవో శ్రీనివాస్ విడుదల చేశారు. వాటి ప్రతులు, సీడీలను రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేశారు. ఈ సందర్భంగా డీఆర్వో మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు స్పెషల్ సమ్మరీ రివిజన్ 2024లో భాగంగా జిల్లాలో ఇప్పటివరకు ఉన్న మొత్తం ఓటర్ల జాబితాను జనవరి 6న డ్రాఫ్ట్ పబ్లికేషన్ విడుదల చేశామని, ఈ నెల 20, 21వ తేదీల్లో స్పెషల్ క్యాంపెయిన్ డే నిర్వహించనున్నట్లు తెలిపారు. రెండు రోజులపాటు ప్రతి పోలింగ్ బూత్‌లో బీఎల్వోలు అందుబాటులో ఉంటారని చెప్పారు. ఈ నెల 22న క్లెయిమ్స్, ఓటర్ల వివరాలపై అభ్యంతరాల స్వీకరణ ఉంటుందన్నారు. ఫైనల్ జాబితాను ఫిబ్రవరి 8న ప్రదర్శిస్తామన్నారు. పరకాల నియోజకవర్గంలో 239 పోలింగ్ కేంద్రాలు ఉండగా, మొత్తం ఓటర్లు 2,22,504 ఉన్నారన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో 244 పోలింగ్ కేంద్రాలకు 2,87,903 మంది ఓటర్లు ఉన్నట్లు వెల్లడించారు. సమావేశంలో అధికారి ప్రసాదరావు, వివిధ పార్టీల ప్రతినిధులు రావు అమరేందర్‌రెడ్డి, బీ ప్రవీణ్‌కుమార్, ఎం మణి, సయ్యద్ ఫైజుల్లా, మచ్చ లక్ష్మణ్, ఎన్ రజినీకాంత్ పాల్గొన్నారు.

కేయూలో విద్యార్థుల ఆందోళన

నిరసన తెలుపుతున్న విద్యార్థులు

హనుమకొండ చౌరస్తా, జనవరి 6 : కాకతీయ యూనివర్సిటీలో బీఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, ఏబీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులు ఆందోళన చేపట్టారు. లంచం తీసుకుంటూ పట్టుబడిన కిష్టయ్యను విధుల నుంచి వెంటనే తొలిగించాలని, కేయూలో అవినీతి అక్రమాలపై సిట్టింగ్ జడ్జితో న్యాయవిచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. యూనివర్సిటీ భూకబ్జాదారులను కూడా బయటకి తీయాలని డిమాండ్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న వీసీ, రిజిస్ట్రార్‌లను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే, యూనివర్సిటీ హాస్టల్‌లో జరిగిన సమావేశంలో ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు మాచెర్ల రాంబాబు మాట్లాడుతూ లంచం తీసుకుంటూ రెడ్‌హ్యాండెడ్‌గా చిక్కిన కిష్టయ్యను, ఆయనకు బాధ్యతలు అప్పగించిన వీసీ రమేశ్‌పై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలన్నారు. ఇటీవల అసిస్టెంట్ రిజిస్ట్రార్ అశోక్‌బాబు యూనివర్సిటీ భూమిని ఆక్రమించి ఇల్లు నిర్మించగా మున్సిపల్ అధికారులు నోటీసులు ఇచ్చారని, అయినా అతన్ని వీసీ విధుల్లో ఎందుకు కొనసాగిస్తున్నారో అర్థం కావట్లేదని తెలిపారు. కార్యక్రమాల్లో వివిధ సంఘాల నాయకులు బొట్ల మనోహర్, మందా శ్రీకాంత్, మచ్చ పవన్ కల్యాణ్, సుదగాని మధు, స్టాలిన్, కార్తీక్, శర్వాణి, రోషిణి, జ్యోత్న, పూజ, నాగార్జున, రాము పాల్గొన్నారు.

పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టాలి

మాదిగ జేఏసీ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు పిడమర్తి రవి

సమావేశంలో మాట్లాడుతున్న పిడమర్తి రవి

సుబేదారి/హనుమకొండ చౌరస్తా, జనవరి 6 : వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదం తెలపాలని మాదిగ జేఏసీ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు పిడమర్తి రవి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం హనుమకొండ టీఎన్‌జీవోస్ భవనంలో మాదిగ జేఏసీ-మాదిగ హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో మైస ఉపేందర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మాదిగలను మోసం చేసిన బీజేపీ తరపున మందకృష్ణ వరంగల్ నుంచి పోటీ చేస్తే తాను కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేస్తానన్నారు. బీజేపీ పార్లమెంట్ ఎన్నికల్లో మాదిగ, మాదిగ ఉపకులాల ఓట్లు దండుకోవడానికి ఎస్సీ వర్గీకరణ జపం చేస్తున్నదని, చిత్తశుద్ధి ఉంటే జనాభా దామాషా ప్రకారం రాష్ట్ర ప్రభుత్వాలకు వర్గీకరణ అమలు చేసే అధికారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీంతో తెలంగాణలో 12శాతం జనాభా ఉన్న మాదిగలు, ఎస్సీ కులాలకు జనాభా ప్రకారం విద్య, ఉద్యోగ రంగాల్లో న్యాయం జరుగుతుందన్నారు. సమావేశంలో మాదిగ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు వీరేందర్, రాష్ట్ర కన్వీనర్ కొడారి ధీరన్, ఉపేందర్ పాల్గొన్నారు.

'ఉద్యమకారులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి'

నెక్కొండ, జనవరి 24 : తెలంగాణ ఉద్యమకారులందరికీ రాజకీయాలకతీతంగా ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని శనివారం నెక్కొండలో నిర్వహించిన ప్రజాపాలనలో అధికారులు, ప్రజాప్రతినిధులను తెలంగాణ ఉద్యమకారులు కోరారు. నెక్కొండలో పెద్ద ఎత్తున రైల్‌రోకోతోపాటు వివిధ రీతుల్లో ఉద్యమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. వారందరినీ ప్రభుత్వం గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కార్యదర్శి సదానందానికి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు కొణిజేటి భిక్షపతి, షాడ అనిత, షాడ సరిత, ఈదునూరి వెంకటేశ్వర్లు, మహ్మద్ అఫ్జల్, ఈదునూరి రమేశ్, మహ్మద్ పాషా, తాటిపెల్లి ప్రదీప్, మహ్మద్ మదార్, మహ్మద్ రహీం పాల్గొన్నారు.

33/11కేవీ సబ్ స్టేషన్ ప్రారంభం

శాయంపేట, జనవరి 6 : మండలంలోని పెద్దకోడెపాక గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ నుంచి శనివారం విద్యుత్ సప్లయ్‌ని పరకాల ఏడీఈ దేవేందర్, ఏఈ రాజ్‌కుమార్ ప్రారంభించారు. పెద్దకోడెపాకలో రూ.2కోట్లతో దీన్ని నిర్మించారు. ఇకపై లోవోల్టేజీ సమస్య లేకుండా నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తామని ఏఈ తెలిపారు.

'యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి : జడ్జి శాలినీలింగం

దామెర, జనవరి 7 : యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పరకాల లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్, పరకాల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి శాలినీలింగం అన్నారు. శనివారం దుర్గంపేట శివారు విట్స్‌లో పోలీసులు, న్యాయసేవాధికార సంస్థ సంయుక్తంగా న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించింది. సదస్సులో పరకాల ఏసీపీ కిశోర్‌కుమార్, సీఐలు మల్లేశ్, వెంకటరత్నం, రవిరాజు, ఎస్సైలు కొంక అశోక్, దేవేందర్, రవీందర్, పరకాల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చంద్రమౌళి పాల్గొన్నారు.

ఇంతెజార్‌గంజ్ సీఐగా పవన్‌కుమార్ బాధ్యతల స్వీకరణ

గిర్మాజీపేట, జనవరి 6: ఇంతెజార్‌గంజ్ సీఐగా ఎల్ పవన్‌కుమార్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఆయన టాస్క్‌ఫోర్స్ విభాగంలో సీఐగా విధులు నిర్వర్తించారు. అనంతరం సీఐకి ఎస్సైలు ప్రసన్న, కొంరెల్లి, సిబ్బంది పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

భీమదేవరపల్లి తహసీల్దార్‌గా ప్రవీణ్‌కుమార్

భీమదేవరపల్లి, జనవరి 6 : భీమదేవరపల్లి తహసీల్దార్‌గా రోకుల ప్రవీణ్‌కుమార్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. హనుమకొండ కలెక్టరేట్ నుంచి ఆయన ఇక్కడికి బదిలీపై వచ్చారు. కాగా, ఇక్కడ పనిచేసిన తహసీల్దార్ వెంకటభాస్కర్ పరకాలకు బదిలీపై వెళ్లారు.

విధుల్లో చేరిన తహసీల్దార్ జగన్‌మోహన్‌రెడ్డి..

ఆత్మకూరు : ఆత్మకూరు తహసీల్దార్‌గా జగన్‌మోహన్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమంలో డీటీ సంగీత, ఆర్ఐలు రవీందర్‌రావు, అన్నపూర్ణ పాల్గొన్నారు.

వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాలకు రండి..

మంత్రి కొండా సురేఖ దంపతులు, మంత్రి పొన్నం ప్రభాకర్‌ను ఆహ్వానిస్తున్న ఈవో

భీమదేవరపల్లి, జనవరి 6 : ఈ నెల 10వ తేదీ నుంచి ప్రారంభయమ్యే కొత్త కొండ వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికలను రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్, దేవాదాయ, ధర్మాదాయ శాఖల మంత్రి కొండా సురేఖ, కలెక్టర్ సిక్తా పట్నాయక్, జడ్పీ చైర్మన్